RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 115 | పేజీలు : 4 | బుధవారం 28 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



తిరుమల సమాచారం 10 కంపార్ట్‌మెంట్లలో భక్తులు, సిఫార్సు లేఖల రద్దు


అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత



- ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన
- అర్నబ్ తుపాను ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు
- రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన
- కోస్తాంధ్ర, యానాంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో బలమైన గాలులు
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

అమరావతి

అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, - మిగతా3లో



ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా..

- ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ
- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్
- నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి

- రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం: సీఎం చంద్రబాబు
- 45 వేల మంది నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యంగా పనిచేయాలని చంద్రబాబు పిలుపు
- రెబల్స్‌గా పోటీ చేస్తే సహించేది లేదు, అది కూటమి ధర్మానికి విరుద్ధం
- సీట్లు రాని వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ
- 'గొడ్డలి పార్టీ' కుట్రలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచన

అమరావతి

రాష్ట్రంలో వైసీపీ ఓటు బ్యాంకు ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయిందని, రాష్ట్రం బాగుపడాలంటే ఆ ఓటు బ్యాంకు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసమే ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది ముఖ్య నేతలు, కార్యకర్తలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ఓటు బ్యాంకు పతనం రాష్ట్ర ప్రగతికి సూచికగా మారాలని ఆకాంక్షించారు. గొడ్డలి పార్టీ చతికిల పడిందని, ఆ పార్టీ అధినేత ఒక తీవ్రవాదిలా "హిట్ అండ్ రన్" తరహా రాజకీయాలు చేస్తున్నారని, బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆయన ధ్యాసంతా ప్రజల సంక్షేమంపై కాకుండా, ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ఉందని విమర్శించారు. గొడ్డలి పార్టీ గతంలో చేసిన అరాచకాలు, అకృత్యాలపై ప్రజలను - మిగతా3లో



రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది



- కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ధ్వజం
- మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్
- కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ
- ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్న

అమరావతి

మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు - మిగతా3లో

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..



- రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ, 46 మంది దుర్మరణం
- టోలెడో ప్రావిన్స్‌లోని ఉర్దా స్టేషన్ సమీపంలో ఈ ఘటన
- ప్రమాద సమయంలో రైళ్లలో 544 మంది ప్రయాణికులు
- మాడ్రిడ్–అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేత



ఆ చట్టంతో డిజిటల్ మీడియా స్వేచ్ఛకు ముప్పు లేదు

- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టత
- డీపీడీపీ చట్టంతో జర్నలిస్టుల స్వేచ్ఛకు ఎలాంటి ముప్పు లేదని కేంద్రం స్పష్టం
- వార్తలు రాసేందుకు వ్యక్తుల అనుమతి, సోర్సుల వెల్లడి అవసరం లేదని వెల్లడి
- చట్టంలో మినహాయింపులు లేవంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన వార్తా సంస్థలు
- పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు
- గోప్యతను ప్రాథమిక హక్కుగా గుర్తించాకే ఈ చట్టం తెచ్చామన్న కేంద్ర మంత్రి

ప్రభుత్వ సేవల్లో ఏఐ

- తెలంగాణలో 'ఏఐ సాక్షమ్' కార్యక్రమం ప్రారంభం
- 'ఏఐ సాక్షమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క
- రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలన్న డిప్యూటీ సీఎం
- ప్రజల డేటా భద్రతకే అత్యధిక ప్రాధాన్యమని వెల్లడి

హైదరాబాద్

తెలంగాణలో ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం, పారదర్శకం చేసే లక్ష్యంతో ప్రభుత్వం 'ఏఐ సాక్షమ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఉద్దేశించిన ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ప్రారంభించారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచి, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు, పింఛనుదారులు వంటి వారు పదేపదే ఆఫీసుల చుట్టూ తిరిగే దుస్థితికి చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ నిధుల వినియోగం, సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా లేదా అనే విశ్లేషణ, విద్యుత్ డిమాండ్ అంచనా వంటి పనులకు ఏఐ ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. అదే సమయంలో ఏఐ వినియోగంలో పలు జాగ్రత్తలు తప్పనిసరి అని భట్టి నొక్కిచెప్పారు. ఏఐ అందించిన సమాచారాన్ని అధికారులు కచ్చితంగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రజల - మిగతా3లో

కరవు మండలాల జాబితా అశాస్త్రీయం

- తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు
- కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం



బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు.. కాంగ్రెస్ ఖాతా తెరిచిందా?

- నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఉపఎన్నికలు
- 12 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కని వైనం
- ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతో జరిగాయని గుర్తుచేసిన ప్రధాని మోదీ
- మోనోకిల్ ఎమోజీతో కాంగ్రెస్‌పై మోదీ సెటైర్

బుధవారం 28 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

కేంద్ర కరువు బృందానికి... మన కరువును చూపిద్దాం ..!!

....నవంబర్ 1, 2వ తేదీల్లో కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన.

....ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి.

..... అనంతపురంలో...డిఆర్ఓ ఏ.మలోల..లి



ఊరూరా ఫ్యాన్ జోరు..!!



పుట్టపర్తిలోని 7 వార్డుల్లో దూసుకెళ్లిన శ్రీధర్ రెడ్డి ప్రచారం

బడేనాయక్ తాండ, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి, ఎనుములపల్లిలో బ్రహ్మరథం

ఫ్యాన్ గుర్తుకే మా ఓటు అంటూ ఏకగ్రీవ మద్దతు



పుట్టపర్తి, అక్టోబర్ 28 (సీమవార్త సాయంకాలం బ్యూరో) :

పుట్టపర్తి మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం పతాకస్థాయికి చేరింది. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బడే నాయక్ తాండ, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి తాండ, ఎనుములపల్లి గ్రామాల్లోని 7 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. బడే నాయక్ తాండ 25వ వార్డు వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి బి. మంజుల భాయి సాయినాథ్ నాయక్, బీడుపల్లి 24వ వార్డు అభ్యర్థి కుమ్మర వెంకటేష్, బ్రాహ్మణపల్లి 22వ వార్డు అభ్యర్థి మోపురి యాస్మిన్ అన్వర్ భాషా, బ్రాహ్మణపల్లి తాండ 23వ వార్డు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థి సుగాలి నారాయణస్వామి, ఎనుములపల్లి 17వ వార్డు అభ్యర్థి సాయిలీల శంకర్ రెడ్డి, 19వ వార్డు అభ్యర్థి పద్మావతి చెంద్రాయుడు, 20వ వార్డు అభ్యర్థి సావిత్రి గంగాధర్ లు ఆయన వెంట నడిచారు. ప్రతి గ్రామంలో ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలకగా, మహిళలు హారతులిచ్చారు. యువత, పెద్దలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అభ్యర్థులందరినీ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ హయాంలోనే పుట్టపర్తి అభివృద్ధి జరిగిందని, మళ్లీ అవకాశం ఇస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాండల అభివృద్ధికి, - మిగతా3లో







సవితమ్మ కోటకు...

“పంకా” రేసు గుర్రాలు..!!



....వైసీపీకి షాక్ టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి

...పెనుకొండలో టీడీపీలోకి 12వ వార్డు వైసిపి కౌన్సిలర్ అభ్యర్థి గణేష్ (ఘన)

...మంత్రి సవితమ్మ సమక్షంలో టీడీపీలో చేరిక

...మరో 5 మంది వైసిపి కౌన్సిలర్ అభ్యర్థులు టిడిపి పార్టీ లో చేరే ఆలోచన

పెనుకొండ అక్టోబర్ 28 సీమవా ర్త సాయంకాలం.

పెనుకొండ మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్,ప్రస్తుత కౌన్సిలర్ అభ్యర్థి గణేష్ మరియు మాజీ ఎంపీటీసీ మురళి వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పెనుకొండలోని మంత్రి సవితమ్మ క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి సవితమ్మ సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గణేష్ ,మురళి మాట్లాడుతూ పెనుకొండ ప్రాంత అభివృద్ధి మంత్రి సవితమ్మ నాయకత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని అన్నారు. అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే నాయకులకు తాము అండగా ఉంటామని తెలిపారు. తమ బలిజ సంఘం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంలో మంత్రి సవితమ్మ రూ.2 కోట్లు కేటాయించడం - మిగతా3లో

“పంకా” నేతల ఖేల్ ఖతం..!!

.....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

..... జగన్ పై ప్రజలకే కాదు వైసీపీ శ్రేణులకూ నమ్మకం లేదు.

.....స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో జగన్ లో తీవ్ర అసహనం.

..... ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు.

..... వైసీపీ శ్రేణులను రెచ్చగొడుతున్న గొడ్డలి పార్టీ నాయకుడు.

.....‘స్థానికం’లో స్వీప్ చేయబోతున్నాం.

.....ట్రిపుల్ సర్కార్ తో అభివృద్ధి, సంక్షేమం పరుగులు :...మంత్రి సవిత.



పెనుకొండ అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం.

రాష్ట్రంలో వైసీపీ పని ఖేల్ ఖతమైందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వీప్ చేయబోతున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జగన్ ను ప్రజలే కాదు చివరికి వైసీపీ శ్రేణులు సైతం నమ్మడం లేదని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో గొడ్డలి పార్టీ తరపున నామినేషన్లు వేయడానికి ఆసక్తి చూపడం లేదని అన్నారు. వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి జగన్ కు గుణపాఠం చెప్పినా, ఆయన తీరు మారడం లేదని మండిపడ్డారు. చొక్కా మడత పెడితే అంటూ ప్రజలను, అధికారులను భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు సత్తా చాటాయన్నారు. 17 మున్సిపాల్టీలను, 77 జెడ్పీటీసీలను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకున్నాయన్నారు. పులివెందుల నియోజకవర్గంలో పులివెందుల నియోజకవర్గంలో ఏడు జడ్పీటీసీ స్థానాలకుగాను - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
బుధవారం 28
అక్టోబర్ 2026

“పంకా” నేతల ఖేల్ ఖతం..!!

-మొదటిపేజీ తరువాయి
మూడు ఏకగ్రీవంగా గెలుచుకున్నామన్నారు. అదే నియోజక వర్గంలో 65 ఎంపీటీసీ స్థానాలకు 64 ఏకగ్రీవంగా సొంతం చేసుకున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో కడప జిల్లా వాసులకు ఫ్యాక్షనిస్టులు, గూండాల నుంచి విముక్తి లభించిందన్నారు. రాష్ట్రంతో పాటు కడపలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. కడప సహా రాయలసీమ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కడప, పులివెందులలో తాగునీటి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. ట్రిపుల్ సర్కార్ తో అభివృద్ధి, సంక్షేమాన్ని రాష్ట్రంలో పరుగులు పెట్టిస్తామని మంత్రి సవిత తెలిపారు.

జగన్ పై వైసీపీ కేడర్ కు నమ్మకం లేదు...

జగన్ ను ప్రజలే కాదు చివరికి వైసీపీ శ్రేణులు సైతం నమ్మడం లేదని మంత్రి సవిత తెలిపారు. ఆయనెంత ఒత్తిడి తీసుకొచ్చినా స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి వైసీపీ శ్రేణులు ముందుకు రావడం లేదన్నారు. దేశ రాజకీయాల్లో నాయకుడిని నమ్మని క్యాడర్ వైసీపీలో మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో వైసీపీ పని ఖేల్ ఖతం దుకాణం బందయ్యిందన్నారు. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో



వైసీపీ శ్రేణులు పలు చోట్ల నామినేషన్లు వేయకపోవడ వల్లే ఏకగ్రీవాలు జరిగాయన్నారు. ఇది వైసీపీకి, జగన్ కు సిగ్గుచేటని మంత్రి సవిత అన్నారు.

ఓటమి భయంతో జగన్ లో అసహనం

స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో మరో ఘోర ఓటమి ఖాయం కావడంతో జగన్ లో అసహనం పెరిగిపోయిందని మంత్రి సవిత అన్నారు. చొక్కా మడత పెడితే...అంటూ ప్రజలు, అధికారులను భయపెట్టేలా మాట్లాడుతున్నారన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనైనా పార్టీ ఉనికిని కాపాడుకోడానికి కిందా మీదా పడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఇదే మాదిరిగా, సీఎంగా ఉన్నప్పుడు తలపై వెంట్రుక కూడా పీకలేరని రెచ్చగొట్టేలా మాట్లాడారన్నారు. దీంతో ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయినా జగన్ నైజం మారడం లేదన్నారు. గొడ్డలి పార్టీ నాయకుడి మాటలతో రెచ్చిపోతే నష్టపోయేది వారేనని మంత్రి సవిత హితవు పలికారు.

‘స్థానికం’లో స్వీప్ చేయబోతున్నాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు స్వీప్ చేయబోతున్నాయని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ పనితీరుపై ప్రజల్లో పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తమవుతోందని, గ్రామాల్లో తమకు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి సవిత తెలిపారు

ఊరూరా ఫ్యాన్ జోరు..!!

-మొదటిపేజీ తరువాయి
తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అభ్యర్థులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాధవ రెడ్డి, రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చంద్రమౌళి, భరత్ కుమార్ రెడ్డి, బడే నాయక్ తాండ మాజీ కౌన్సిలర్ పరశురాం నాయక్, రాజేంద్ర నాయక్, రవి నాయక్, రాంజీ నాయక్, బాలాజీ నాయక్ తో పాటు వైసీపీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సవితమ్మ కోట కు... “పంకా” రేసు గుర్రాలు..!!

-మొదటిపేజీ తరువాయి
పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పెనుకొండ ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంత్రి సవితమ్మ నాయకత్వంలో పనిచేస్తానని గణేష్ ,మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర కరువు బృందానికి...
మన కరువును చూపిద్దాం ..!!

అనంతపురం, అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. నవంబర్ 01, 02వ తేదీల్లో అనంతపురం జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించనుంది. కేంద్ర కరువు బృందం పర్యటన నేపథ్యంలో బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో కరువు బృందం పర్యటన ఏర్పాట్లపై డిఆర్ఓ ఏ.మలోల సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీన కేంద్ర కరువు బృందం. అనంత పురం జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, 2వ తేదీన జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేస్తారని తెలిపారు. కేంద్ర కరువు బృందం పర్యటన కోసం మిల్ టు మినిట్ ప్రోగ్రాం సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పోలీసు శాఖ సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. ఖరీఫ్ 2026-27లో కరువు పరిస్థితులు తెలిసేలా ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యుఎస్, ఐసిడిఎస్, పోలీస్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కరువు బృందం పర్యటన కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కేంద్ర కరువు బృందం పర్యటన అత్యంత ముఖ్యమైనదని, ప్రత్యేక దృష్టి సారించి కరువు బృందం పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, వెంకట నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఏపీఎంఐపీ ఏపీడి చంద్రశేఖర్, డ్వామా, ఐసిడిఎస్, సిరికల్చర్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

“ పచ్చ”నివే గుర్రాలకు అభినందనలు..!!

.....ఏకగ్రీవాలు సాధించిన ఎంపీటీసీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందనలు.
....ఎమ్మెల్యే సునీతను కలిసిన కుంటిమద్ది, ముట్టాల, సింగంపల్లి ఎంపీటీసీలు
....ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలిపిన ఎంపీటీసీలు
.....ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి శ్రమించాలని సూచనలి





అనంతపురం అక్టోబర్ 28 సీమ వరద సాయంత్రం. రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం ఏకగ్రీవ విజయాల పరంపర కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వివిధ మండలాల ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురం లోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎంపీటీసీలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రామగిరి మండలం కుంటిమద్ది ఎంపీటీసీ మజ్జిగ సుకన్య, ఆత్మకూరు మండలం ముట్టాల ఎంపీటీసీ గీతారాణి, సింగంపల్లి ఎంపీటీసీ గోవింద్ నాయక్ లు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. తమ ఏకగ్రీవ విజయానికి సహకరించినందుకు, తమపై నమ్మకం ఉంచినందుకు అభ్యర్థులు, నాయకులు ఎమ్మెల్యే సునీతకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఏకగ్రీవంగా ఎన్నికైన మజ్జిగ సుకన్య, గీతారాణి, మరియు గోవింద్ నాయక్‌లను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 24కు పైగా ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పారదర్శక పాలన అందించే విధంగా చూడాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

ఆ చట్టంతో డిజిటల్ మీడియా స్వేచ్ఛకు ముప్పు లేదు

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం-2023 వల్ల జర్నలిస్టుల స్వేచ్ఛకు ఎలాంటి ముప్పు వాటిల్లదని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం స్పష్టం చేశారు. మీడియా స్వేచ్ఛా వార్తలు నివేదించే సామర్థ్యాన్ని బలహీనపరిచే నిబంధన ఏదీ ఈ చట్టంలో లేదని ఆయన హామీ ఇచ్చారు. పత్రికా స్వేచ్ఛకు ఈ చట్టం పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ (డీఎన్‌పీఏ) ఈ చట్టాన్ని సుప్రీంకోర్టులో సవాలు చేసిన నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ చట్టంలో జర్నలిజానికి ప్రత్యేక మినహాయింపులు లేకపోవడం వల్ల వార్తా సేకరణకు ఆటంకం కలుగుతుందని, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్ దెబ్బతింటుందని, పౌరుల సమాచార హక్కు బలహీనపడుతుందని డీఎన్‌పీఏ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌పై స్పందించాలని సుప్రీంకోర్టు మంగళవారం కేంద్రాన్ని ఆదేశించింది. మీడియా సంస్థల ఆందోళనలపై స్పందించిన వైష్ణవ్, చట్టం రూపకల్పన ప్రక్రియను వివరించారు.



“ప్రైవసీని ప్రాథమిక హక్కుగా గుర్తించిన సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగానే ఈ చట్టాన్ని రూపొందించాం. పత్రికా స్వేచ్ఛను ప్రభావితం చేయాలనే ఉద్దేశం కూడా ప్రభుత్వానికి లేదు. చట్టం రూపకల్పనకు ముందు నెల రోజుల పాటు విస్తృతమైన ప్రజా సంప్రదింపులు జరిపాం. ఇందులో పరిశ్రమ వర్గాలు కూడా పాలుపంచుకున్నాయి. చట్టంలో ఎక్కడా జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే అంశం లేదు” అని ఆయన తెలిపారు. మీడియా సంస్థల ఆందోళనలను తోసిపుచ్చుతూ.. వార్తా కథనానికి సంబంధించిన వ్యక్తి నుంచి రిపోర్టర్ ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పే నిబంధన ఏదీ ఈ చట్టంలో లేదని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా, కథనానికి సంబంధించిన వార్తా మూలాలను (సోర్స్) వెల్లడించాలని బలవంతం చేసే క్లాజ్ కూడా ఇందులో లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 2023లో పార్లమెంట్ ఆమోదించిన డీపీడీపీ చట్టం, డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించి భారతదేశంలోనే మొట్టమొదటి సమగ్ర చట్టం. వ్యక్తుల సమ్మతితో లేదా చట్టంలోని సెక్షన్ 7లో పేర్కొన్న కొన్ని ‘చట్టబద్ధమైన ఉపయోగాలు’ కింద వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడానికి ఇది అనుమతిస్తుంది. ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉండగా, కేంద్రం తన స్పందనను తెలియజేయాల్సి ఉంది.

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..

-మొదటిపేజీ తరువాయి
యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి..

-మొదటిపేజీ తరువాయి
చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి ఏకంగా 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, న్యాయస్థానం కూడా వారి కుట్రలను తిరస్కరించిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు “సుపరిపాలన” అనే నినాదాన్ని విశ్వసించి ఎన్డీఏ కూటమికి చరిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కేవలం 28 నెలల కాలంలోనే తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించడం, పేదలకు ఇళ్ల పట్టాలు, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యత అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. మూడు పార్టీలు ఉన్నప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సహజమని, అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని అధిగమించాలని సూచించారు. పార్టీ అధినేతలు చర్చించి ఖరారు చేసిన అభ్యర్థుల విజయానికే అందరూ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఎవరైనా రెబల్స్‌గా, స్వతంత్రులుగా పోటీలో నిలవడం కూటమి ధర్మానికి పూర్తిగా విరుద్ధమని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. టికెట్లు ఆశించి భంగపడిన వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్నబ్ తుపాను రూపంలో రాష్ట్రం ఒక విపత్తును ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలిపారు. ఒకవైపు తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తూనే, మరోవైపు పార్టీ వ్యవహారాలకు, ఎన్నికల వ్యూహాలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉందని, ఇప్పుడు స్థానిక సంస్థలను కూడా గెలుచుకుని “ట్రిపుల్ ఇంజిన్ సర్కార్” ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు.. ఇలా అన్నీ క్లీన్ స్వీప్ చేసుకుని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అత్యంత చురుగ్గా పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపును ఖరారు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు.. కాంగ్రెస్ ఖాతా తెరిచిందా?

నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానాన్నీ గెలుచుకోలేకపోయింది. ఈ ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యంగా స్పందించారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగాయని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ఎన్ని స్థానాలు గెలిచిందో ఊహించాలంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. దీనికి ‘మోనోకిల్’ ఎమోజీని జతచేశారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఉపఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 12 స్థానాల్లో పోటీ చేసింది. గతంలో ఆ పార్టీ గెలిచిన నాలుగు స్థానాలు కూడా ఈ ఎన్నికల్లో ఉన్నాయి. అయినా ఈసారి ఒక్క చోటా విజయం సాధించలేకపోయింది. కర్ణాటకలో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌కు సీటు దక్కకపోవడం గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఫలితాలను ప్రస్తావిస్తూ మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఓటింగ్ యంత్రాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ గతంలో ఆరోపణలు చేసింది. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పత్రాలతోనే జరిగాయని మోదీ గుర్తుచేశారు. అయినా

స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం..



స్పెయిన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. రెండు హైస్పీడ్ రైళ్లు ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో కనీసం 46 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అనేక మంది గాయపడ్డారు. దేశంలోని టోలెడో ప్రావిన్స్‌లో బుధవారం ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం, ఉదయం 8:54 గంటలకు ఉర్దా రైల్వే స్టేషన్ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థ రెన్‌ఫె (=వఅటవ)కి చెందిన ఏవీఈ (ూఎజు) రైలు, ప్రైవేట్ సంస్థ ఐరియో (xతీఎశీ)కు చెందిన రైలు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు ఐరియో రైలుకు చెందిన రెండు బోగీలు పట్టాలు తప్పి పక్కనే ఉన్న గట్టుపైకి పడిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవల సిబ్బంది, అగ్నిమాపక బృందాలు, పౌర రక్షణ విభాగాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు మూడు మెడికల్ హెలికాప్టర్లను సైతం రంగంలోకి దించారు. కాస్టిల్లా-లా మంచా ప్రాంతీయ ప్రభుత్వ ప్రతినిధి ఎస్తేర్ పడిల్లా వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో రెండు రైళ్లలో కలిపి మొత్తం 544 మంది ప్రయాణికులు ఉన్నారు. ఐరియో రైలులో 146 మంది, రెన్‌ఫె రైలులో 397 మంది ప్రయాణిస్తున్నట్లు ‘ఎల్ పైస్’ అనే స్థానిక పత్రిక నివేదించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రెన్‌ఫె ఏవీఈ రైలు ముందు వెళ్తున్న ఐరియో రైలును వెనుక నుంచి ఢీకొట్టి ఉండవచ్చని రవాణా మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదం కారణంగా మాడ్రిడ్-అండలూసియా మధ్య నడిచే హైస్పీడ్ రైల్వే కారిడార్‌లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. తమ అత్యవసర ప్రోటోకాల్స్‌ను యాక్టివేట్ చేశామని, అధికారులకు అన్ని విధాలా సహకరిస్తున్నామని ఐరియో సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా, మాడ్రిడ్, సియుడాడ్ రియల్, అండలూసియా మధ్య సేవలను నిలిపివేసినట్లు రెన్‌ఫె ప్రకటించింది. రైళ్ల సేవలు ఎప్పుడు పునరుద్ధరించబడతాయో స్పష్టత లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ సేవల్లో ఏఐ:

-మొదటిపేజీ తరువాయి
వ్యక్తిగత డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. చిన్నస్థాయి ప్రయోగాలు విజయవంతమైన తర్వాతే ఏఐ వ్యవస్థలను విస్తరించాలని, ఏవైనా లోపాలు జరిగితే బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత ఉండాలని అన్నారు. ప్రజలకు అందే వేగవంతమైన, పారదర్శక సేవలే ఏఐ విజయానికి గీటురాయి అవుతాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది

-మొదటిపేజీ తరువాయి
శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. “కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది” అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరపున డిమాండ్ చేశారు.

ఏపీలో జెడ్పీటీసీ,
ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా..

ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

సీమ వార్త సాయంకాలం

బుధవారం 28
అక్టోబర్ 2026

కాచికుంట గ్రామంలో వైకాపా నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం

జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు, ఎంపీటీసీ అభ్యర్థి అనిత కాంత రాజు



అమరాపురం, అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. మండలంలోని కాచికుంట, హలుకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు, ఎంపీటీసీ-1 వైకాపా అభ్యర్థి అనితకాంతరాజు లు ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా నిర్వహించారు. అమరాపురం జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో హలుకూరు--1 ఎంపీటీసీ అభ్యర్థి అనిత కాంత రాజు తో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు వైకాపా మండల బూత్ మేనేజర్ రామ్మూర్తి, కాచి కుంట హనుమంతరాయ గంగాధరప్ప లతోపాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

పొలంబాట పట్టిన కూటమి ఎంపిటిసి-2అభ్యర్థి వనజ శివశంకర్



అమరాపురం అక్టోబర్ 28 సీమవార్త సాయంత్రం. అమరాపురం మండల పరిధిలోని హేమావతి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-2 అభ్యర్థిని వనజా శివశంకర్ బుధవారం ఎన్నికల ప్రచార నిమిత్తం పొలంబాట పట్టారు. వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన రైతులు మరియు రైతు కూలీలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వనజా శివశంకర్ ఓటర్లను అభ్యర్థించారు. తనకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కుమార్ స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, యానంద్, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, మాజీ ఎంపిటిసి శివకుమార్, డీలర్ కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

మందలపల్లి ఎంపిటిసి కృష్ణవేణి... ఇంటింటి ప్రచారం.

కరావులపల్లి, కరావులపల్లి తాండ గ్రామాల్లో ఇంటింట ప్రజాదరణ.

ప్రచారంలో పాల్గొన్న.. ముసలి రెడ్డి, మాజీ జెడ్పిటిసి జయరాం నాయక్.





గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. స్థానిక మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మందలపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణవేణి తన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇందులో భాగంగా బుధవారం మందలపల్లి ఎంపీటీసీ పరిధిలోని కరావులపల్లి, కరావులపల్లి తాండ గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి భర్త గిరిధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి జయరాం నాయక్, సీనియర్ నాయకులు ముసలిరెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు అభ్యర్థి వెంట ప్రచారంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కృష్ణవేణికి ఘన స్వాగతం పలుకుతూ ప్రజలు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం



యాడికి అక్టోబర్ 28 సీమ వార్త సాయంకాలం యాడికి మండలకేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో కట్టెల డిపో జూటూరు బషీర్ మనవరాలు ఫైజా బటుల్ పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. జూటూర్ బషీర్ కూతురు ముల్లా రుక్సానా, అల్లుడు ముల్లా జిలాన్, మనవడు మహమ్మద్ నాదిమ్,ఫైజా బటుల్ కుటుంబం అంతా కూడా ఆశ్రమంలో అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా భావించారు. వృద్ధులకు, నిరాశ్రయులకు మంచి విందును ఏర్పాటు చేయించి, అన్నదానం చేశారు.ఇందు నిమిత్తమై ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా కూడా చిన్న బిడ్డ ఫైజా కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, రెండు చేతులెత్తి దీవించి, కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీ యస్ ఆర్ టీ సి బస్సు డ్రైవర్‌పై దాడి నలుగురిపై కేసు నమోదు.....



తనకల్లు అక్టోబర్ 28 సీమ వార్త న్యూస్.. తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ వద్ద ఏపీ యస్ ఆర్ టీ సి బస్సు డ్రైవర్‌పై దాడి జరిగిన సంఘటన చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి కదిరి వైపు వెళ్తున్న ఏపీ యస్ ఆర్ టీ సి బస్సు నంబర్ ూూ40 0859ను నలుగురు వ్యక్తులు అడ్డగించి, డ్రైవర్ దుంగావత్ వేమన్న నాయక్ (51), తండ్రి దుంగావత్ లక్ష్మయ్య నాయక్, కొండకమర్ల గ్రామం, ఓబులదేవరచెరువు మండలం నివాసి, కదిరి డిపోలో ఏపీ యస్ ఆర్ టిసి డ్రైవర్‌గా పనిచేస్తున్న వ్యక్తిని బస్సు నుంచి బలవంతంగా కిందకు లాగి, చేతులు మరియు కాళ్లతో దాడి చేసి గాయపరిచి, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించినట్లు ఫిర్యాదు అందింది.

ఈ ఘటనలో నిందితుల వివరాలు:

1. ఈ. విశ్వనాథ్ (32), తండ్రి ఈ. అమరనారాయణ, నయనచెరువు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.
2. బి. మధుకుమార్ (32), తండ్రి రామకృష్ణ.
3. జి. సునీల్ (23), తండ్రి జి. గోపాల్.
4. ఈ. రాము (34), తండ్రి ఈ. అమరనారాయణ.

పై నలుగురూ అన్నమయ్య జిల్లా, పీటీఎం మండలం, మద్దయ్యగారిపల్లి గ్రామ నివాసితులు. గాయపడిన డ్రైవర్‌ను వెంటనే చికిత్స నిమిత్తం తనకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఈ ఘటనపై తనకల్లు పోలీస్ స్టేషన్‌లోకింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. నిందితులపై చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై దిలీప్ కుమార్ తెలియ జేశారు..

జీనం వెంట జనం... సైకిల్ తో పయనం.

...ఎంపిపి కి బలపరిచిన అభ్యర్థి జీనం నరేష్ వెంట కూటమి టీం

వెంకటరమణపల్లి ఎంపీటీసీ పరిధిలో ఊరు వాడ ఉత్సాహంగా ప్రచారం.





గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. కూటమి తరపున గోరంట్ల మండల ఎంపీపీ అభ్యర్థిగా బలపరిచిన తెలుగుదేశం పార్టీ వెంకటమ్మ పల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన జీనం నరేష్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు పల్లె ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఎన్నికల ప్రచారం పులేరు పంచాయతీ లోని కొత్త బయనపల్లి, వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లి గ్రామాల నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి జీనం నరేష్ కు మద్దతుగా హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మఠం శ్రీనివాసులు, లక్ష్మీ నరసప్ప యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, కొత్తపల్లి నరసింహులు, స్థానిక నాయకులు శంకరప్ప, చంద్రారెడ్డి, డిష్ శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, జైపాల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, మ రెడ్డి పల్లి నరసింహులు, తదితరులు ప్రచారంలో పాలు పంచు కున్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలపై వివరిస్తూ కూటమి గెలుపే ప్రజల గెలుపుని అభివృద్ధికి బాట అని ప్రజలు చైతన్యం పెంపొందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులకు గ్రామాల్లో అడుగడుగునా స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలుకుతూ ఆదరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయుడు, శెట్టి చిన్నంపల్లి రంగప్ప, రంగారెడ్డి, గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

జనం మధ్య దైవంగం శీను ముమ్మర ప్రచారం.

చౌడేశ్వరి కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీటీసీ అభ్యర్థి దేవంగం శ్రీనివాసులు.

పాల్గొన్న హాస్టల్లో స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.



గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. స్థానిక మండల పరిషత్ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోరంట్ల పట్టణంలోని రెండవ ఎంపిటిసి పరిధిలో గల నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీ నుంచి ఆ ప్రాంత స్థానిక తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి అభ్యర్థి దేవంగం శ్రీనివాసులు టిడిపి నాయకులతో కలసి టిడిపి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీలోని వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా కూటమి ప్రభుత్వ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలపరుస్తున్న టిడిపి అభ్యర్థి గెలుపుతోనే ఒకవైపు సంక్షేమం మరో మరోవైపు అభివృద్ధి పరుగులు పెడతాయని ప్రజలం కోరారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ గౌడ్, వట్టే సుధాకర్, జయరాం, అజంతుల్లా, బొబ్బిలి రాము, మామిడికాయల హరి, మునిస్వామి, కురుబ మల్లికార్జున, నాగమణి, గడ్డం ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

జాల అలివేలమ్మ గెలుపే లక్ష్యంగా ప్రచారం.

... గోరంట్ల 3 వ ఎంపీటీసీ పరిధిలో అంగడి ఈశ్వర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

.... పాల్గొన్న హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్.



గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త సాయంత్రం. స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ పరిధిలో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి జాల అలివేలమ్మ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందులో భాగంగా బుధవారం మూడవ ఎంపీటీసీ పరిధిలోని శివాలయం కాలనీ, రామ శంకరయ్య కాలనీ ప్రాంతాల్లో ఎంపిటిసి అభ్యర్థి భర్త, సీనియర్ టిడిపి నాయకులు అంగడి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు డీలర్ రమేష్, మల్లేష్, వాటర్ ప్లాంట్ ఖలీమ్,దాదు తదితరులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందుతాయని పేర్కొన్నారు. అలివేలమ్మ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ప్రాంతాల్లో స్థానిక ప్రజలు వీరికి బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881